# మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం వడ్డించాలి

**- కలెక్టర్ వెంకటేష్ దోత్రె**



**ఆసిఫాబాద్ ప్రతినిధి**

**28 నవంబర్ సూర్య మేజర్ న్యూస్**

జిల్లా కేంద్రంలోని జనకాపూర్ జెడ్పి ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే గురువారం మధ్యాహ్నం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజన వంటకాలను పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనాన్ని తయారు చేశారా? అని వంటవారిని అడిగి తెలుసుకున్నారు. నిత్యం మెనూ ప్రకారం పిల్లలకు భోజనం పెట్టాలని ఆదేశించారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం వడ్డించకుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఉపాధ్యాయులకు, వంటవారికి తగు సూచనలు చేశారు.


# ఆదిలాబాద్-మంచిర్యాల



సూర్య

www.suryaa.com

♦ నిర్మల్ ♦ కొమురంభీం ఆసిఫాబాద్

శుక్రవారం 29 నవంబర్ 2024 , పేజీలు 07


## 3 రోజులలో
# వరిధాన్యం నగదు
## రైతుల ఖాతాలలో జమ

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



మంచిర్యాల ప్రతినిధి, నవంబర్28, సూర్య మేజర్ న్యూస్ :

ప్రభుత్వ ఆదేశానుసారం జిల్లాలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల వద్ద నిబంధనల ప్రకారం పరిధాన్యం కొనుగోలు చేసి సంబంధిత రైతుల ఖాతాలలో 3 రోజులలోగా నగదు జమ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం కొంత మంది రైతులు తమ ఖాతాలలో నగదు జమ కావడంతో జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ చాంబర్లో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావుతో కలిసి జిల్లా కలెక్టర్ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతుల సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి వరిధాన్యం కొనుగోలు చేస్తుందని, సన్నరకం ధాన్యాన్ని మద్దతు ధరతో పాటు 500 రూపాయలు బోనస్ అదనంగా చెల్లిస్తుందని తెలిపారు. జిల్లాలోని జైపూర్ మండలం కిష్టాపూర్ గ్రామానికి చెందిన తపుటం రాయమల్లుకు సంబంధించి 38.80 క్వింటాళ్ళ సన్నబియ్యంకు గాను 2 వేల 320 రూపాయల మద్దతు ధరతో 90 వేల 16 రూపాయలతో పాటు 500 రూపాయల బోనస్ సొమ్ము 19 వేల 400 రూపాయలు, కటుకూరి కార్తీక్ రెడ్డికి సంబంధించి 101,20 క్వింటాళ్ళకు 2 లక్షల 34 వేల 784 రూపాయల మద్దతు.. మిగితా...2లో

## కాంగ్రెస్ పార్టీ బలపరిచిన
# ఎమ్మెల్సీను గెలిపించేందుకు కృషి

**- ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్**

**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ :**



త్వరలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ బలపరచిన ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించేందుకు కృషి చేస్తామని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. గురువారం హైదరాబాదులోని గాంధీ భవనంలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశంలో టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మిగితా..2లో

## సర్వే వివరాలను
# స్పష్టంగా నమోదు చేయాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి**

**ఆసిఫాబాద్ ప్రతినిధి 28 నవంబర్ సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వం చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే ప్రక్రియలో సేకరించిన కుటుంబ సభ్యుల వివరాలను ఆన్‌లైన్ పోర్టల్‌లో ఎలాంటి పొరపాట్లు లేకుండా స్పష్టంగా నమోదు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. గురువారం జిల్లాలోని కౌటాల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కొనసాగుతున్న సర్వే వివరాల నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు



కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రక్రియలో ప్రత్యేక అధికారులు, సూపర్‌వైజర్లు, ఎన్యుమరేటర్లను నియమించి జిల్లాలోని అన్ని కుటుంబాల వివరాలను నిర్దిష్ట నమూనాలో పొందుపరిచిన అంశాల ప్రకారం పూర్తి స్థాయిలో సేకరించడం జరిగిందని తెలిపారు. ఈ క్రమంలో సేకరించిన సమాచారాన్ని నమోదు చేయడంలో డాటా ఎంట్రీ ఆపరేటర్లకు శిక్షణ ఇచ్చి ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఆపరేటర్లు ప్రతి రోజు వారికి కేటాయించిన లక్ష్యాన్ని పూర్తి స్థాయిలో చేయాలని, ఎలాంటి అలసత్వం, నిర్లక్ష్యం వహించకుండా వివరాల నమోదులో శ్రద్ధ వహించాలని తెలిపారు. మిగితా...2లో

## ప్రజల ఆరోగ్యంపై వైద్యులు, సిబ్బంది
# ప్రత్యేక దృష్టి సారించాలి

**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**



**ఆసిఫాబాద్ ప్రతినిధి 28 నవంబర్ సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలోని ప్రజల ఆరోగ్యం పై వైద్యులు, సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశం మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సీతారాంలతో కలిసి జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు, మెడికల్ సూపర్ వైజర్లు, ఆరోగ్య కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే ప్రజల ఆరోగ్యంపై వైద్యులు, సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాలని, విధుల పట్ల సమయపాలన పాటించాలని తెలిపారు. తమ పరిధిలోని గర్భం దాల్చిన మహిళల వివరాలు నమోదు చేయాలని, వారికి సమయానుసారంగా నిర్వహించవలసిన పరీక్షలను నిర్వహించి అవసరమైన మందులు, పోషకాహారం అందించాలని, బాలింతలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. రక్తహీనతతో బాధపడే గర్భిణీలు, బాలింతలకు సకాలంలో వైద్య సహాయం అందించాలని తెలిపారు. తరువాయి..2లో

## ఆత్మహత్యల నివారణకు
# అవగాహన సదస్సు నిర్వహించాలి

**... అదిలాబాద్ డి.ఎస్.పి జీవన్ రెడ్డి**




## ప్రభుత్వ వసతి గృహాల్లో చదివే
# విద్యార్థులకు
## నాణ్యమైన భోజనాన్ని అందించాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్**



3 లో

సూర్య
శుక్రవారం 29 నవంబర్ 2024

# 3 రోజులలో వరిధాన్యం నగదు రైతుల ఖాతాలలో జమ

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మొదటి పేజీ తరువాయి...**

ధరతో పాటు బోనస్ సొమ్ము 50 వేల 600 రూపాయలు, మాయా శ్రీనివాసకు సంబంధించి 44.80 క్వింటాళ్ళకు గాను 1 లక్షా 3 వేల 936 రూపాయలతో పాటు బోనస్ సొమ్ము 22 వేల 400 రూపాయలు, చందురాల జైపాల్ రెడ్డికి సంబంధించి 83.20 క్వింటాళ్ళకు గాను 1 లక్షా 93 వేల 24 రూపాయల మద్దతు ధరతో పాటు బోనస్ సొమ్ము 41 వేల 600 రూపాయలు జమ కావడం జరిగిందని తెలిపారు.రైతులు మధ్య దళారీలను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం ద్వారా రైతులా తమ ధాన్యాన్ని ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని విక్రయించి మద్దతు పొంది ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ శ్రీకళ,ధాన్యం కొనుగోలు కేంద్రం ఇన్చార్జ్ రమేష్,రైతులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రజల ఆరోగ్యంపై వైద్యులు,

## సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాలి

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**మొదటి పేజీ తరువాయి...**

గ్రామీణ ప్రాంతాలలో వైద్య సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యటించాలని,జిల్లాలో క్షయ,కుష్టు, మలేరియా, ఫైలేరియా,ఫైలేరియా వంటి వ్యాధులు విస్తరించకుండా



నిరోధించేందుకు వైద్యులు అధికారుల సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఇమ్యునైజేషన్ ప్రక్రియ నిరంతరంగా కొనసాగించాలని, వైద్య శాఖలోని క్రింది స్థాయి సిబ్బంది పూర్తి స్థాయిలో నియమించడం జరిగిందని తెలిపారు. ప్రసవాలు తప్పనిసరిగా ఆసుపత్రులలోని జరిగే విధంగా ఆరోగ్య, ఆశ కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రధానమంత్రి జన్ మన్ పథకం కింద పి.వి.టి.జి.గ్రామాలలో ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేయడం జరిగిందని, వైద్యులు అందుబాటులో ఉంటూ ప్రజలకు సేవలు అందించాలని, ప్రతి ఆసుపత్రిలో అవసరమైన మందులు అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వారీగా వైద్య సిబ్బంది సమావేశం ఏర్పాటు చేసుకొని సమీక్షలు నిర్వహించుకోవాలని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే విధంగా కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రి పర్యవేక్షకులు డా.ప్రవీణ్ రెడ్డి,వైద్యులు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీ ప్రాంతంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలి

**ఉట్నూర్ ,నవంబర్ 28 ,సూర్య మేజర్ న్యూస్**

ఉట్నూర్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు భరత్ చౌహాన్ ఆధ్వర్యంలో ఏజెన్సీ ప్రాంతంలోని రైతులు గురువారం ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా స్థానిక ఆర్డిఓ కార్యాలయంలో ఏజెన్సీ ప్రాంతంలోని రైతుల సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రం అందించారు. అనంతరం భరత్ చౌహాన్ మాట్లాడుతూ.. ఏజెన్సీ ప్రాంతంలో రైతులు ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. అలాగే ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజనేతరులకు పహాణీలు ఇవ్వకపోవటంతో వారికి రుణమాఫీ కావటం లేదన్నారు. కావున ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతంపై ప్రత్యేక దృష్టి సాధించి గిరిజనులు అలాగే గిరిజనేతరుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు రైతులు పాల్గొన్నారు.



### ఆత్మహత్యల నివారణకు

## అవగాహన సదస్సు నిర్వహించాలి

### ... అదిలాబాద్ డి.ఎస్.పి జీవన్ రెడ్డి

**తలమడుగు నవంబర్ 28 సూర్య మేజర్ న్యూస్**

మండలంలో ఆత్మహత్య కేసులు ఎక్కువ నమోదవుతున్నాయని ఆత్మహత్యల నివారణ కొరకు అవగాహన సదుస్సులు




నిర్వహించాలని ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ డిఎస్పి గురువారం సందర్శించి పోలీసులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. పోలీస్ స్టేషన్‌కి వచ్చే ఫిర్యాది దారుల పట్ల గౌరవంగా వ్యవహరించాలని ఫిర్యాదులను ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేయాలని సూచించారు. నేరాలను నివారిస్తూ గస్తీని ముమ్మరం చేయాలని పేర్కొన్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటి పోలీస్ స్టేషన్ నిర్వాహన పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ ఫణిందర్ స్థానిక ఎస్సై అంజమ్మ సిబ్బంది గోపాల్ ప్రహ్లాద్ సంతోష్ రామ్ రెడ్డి రైటర్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

### రైతు సంక్షేమం కోసం

## కాంగ్రెస్ సర్కార్ కృషి

- రైతులు ఆందోళన చెందొద్దు
- చివరి వరిగింజ వరకు కొంటాం
- ఏఎంసీ డైరెక్టర్ పోల్సాని రవీందర్ రావు
- రంగపేటలో వరిధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**లక్షెటిపేట,నవంబర్ 28,సూర్య మేజర్ న్యూస్**

రైతు సంక్షేమం కోసం కాంగ్రెస్ సర్కార్ నిరంతరం పని చేస్తుందని, రైతులెవరు ఆందోళన చెందొద్దని, ప్రతి చివరి వరిగింజ వరకు కొంటామని ఏఎంసీ డైరెక్టర్ పోల్సాని రవీందర్ రావు పేర్కొన్నారు. గురువారం అయన మండలంలోని రంగపేటలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. ప్రతి పక్షం నాయకుల మాటలు నమ్మవద్దని, మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు అందరికి అండగా ఉంటదన్నారు. ఈ విషయమైనా నేరుగా ఎమ్మెల్యేను సంప్రదిస్తే తగు పరిస్కారం చూపిస్తాడన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు, శనిగరపు తిరుపతి, సలాకుల చంద్రయ్య, సంఘ మహిళా సభ్యులు పురేళ్ళ మల్లమ్మ,, కార్యకర్త దుంపల సుజాత, రైతులు, హమాలీలు పాల్గొన్నారు.



## సర్వే వివరాలను స్పష్టంగా నమోదు చేయాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి

**మొదటి పేజీ తరువాయి...**

అనంతరం చింతల మానేపల్లి మండలం రవీంద్ర నగర్, కౌటాల మండలం సాండ్ గాం గ్రామాలలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం



కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. రైతుల సంక్షేమంలో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు నిబంధనలు పాటిస్తూ నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని తెలిపారు. ప్రభుత్వం సన్నరకం వడ్లకు మద్దతు ధరతో పాటు అదనంగా 500 రూపాయల బోనస్ ఇవ్వడం జరుగుతుందని, ఈ నేపథ్యంలో సన్నరకం, దొడ్డురకం వడ్లను వేర్వేరుగా కొనుగోలు చేయాలని, సన్నరకం ధాన్యాన్ని వ్యవసాయ విస్తరణాధికారులు గుర్తించి ధృవపత్రం జారీ చేయాలని తెలిపారు. క్వింటాల్ ఏ గ్రేడ్ రకానికి 2 వేల 320 రూపాయలు, సాధారణ రకానికి 2 వేల 300 రూపాయలు చెల్లించడం జరుగుతుందని, కొనుగోలు చేసిన వెంటనే రైతుల వివరాలు ట్యాబ్‌లలో నమోదు చేయాలని, సంబంధిత రైతుల ఖాతాలలో త్వరితగతిన నగదు జమ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే సమయంలో 17 శాతం కంటే తక్కువగా తేమ శాతం ఉండాలని, తాలు, మట్టిగడ్డలు లేకుండా నిబంధనలను పాటిస్తూ నాణ్యమైన ధాన్యాన్ని తీసుకురావాలని, కొనుగోలు కేంద్రాలలో రైతుల సౌకర్యార్థం మౌళిక వసతులు కల్పించడం జరిగిందని, కొనుగోలు కేంద్రాలలో తూకం, తేమ యంత్రాలు, త్రాగునీరు, నీడ, టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని, కొనుగోలు సమయంలో సంబంధిత రైతులు రశీదు జారీ చేయాలని తెలిపారు.కౌటాల మండల కేంద్రంలోని ఆశ్రమ బాలుర పాఠశాలను సందర్శించి పాఠశాలలోని తరగతి గదులు, వంటశాల, మూత్రశాలలు, పరిసరాలు, రిజిస్టర్లు, ఆహార సామాగ్రి నిల్వలు, భోజన నాణ్యతను పరిశీలించారు విద్యార్థులకు మెను ప్రకారం సకాలంలో పోషక విలువలు గల ఆహారాన్ని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఆహారం తయారీలో తాజా కూరగాయలు, నాణ్యమైన సామాగ్రిని వినియోగించాలని తెలిపారు. వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, కార్యచరణ ప్రకారం సిలబస్ పూర్తి చేయాలని తెలిపారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ పార్టీ బలపరిచిన

## ఎమ్మెల్సీను గెలిపించేందుకు కృషి

### - ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**మొదటి పేజీ తరువాయి...**

రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జి దీపాదాస్ మున్షి ,రాష్ట్ర ఐటి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ,రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, డిసిసి అధ్యక్షులతో కలసి ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించడమే లక్ష్యంగా పని చేస్తామన్నారు.



నేటి దినపత్రిక
సూర్య
శుక్రవారం 29 నవంబర్ 2024



## అట్టహాసంగా జిల్లా వైజ్ఞానిక ప్రదర్శనలు ప్రారంభం

### - విద్యార్థులుభావిశాస్త్రవేత్తలుగాఎదగాలి

### - కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి 28 నవంబర్ సూర్య మేజర్ న్యూస్**

జిల్లా కేంద్రంలోని సెయింట్ మేరీ ఉన్నత పాఠశాల లో గురువారం జిల్లా స్థాయి ఇన్స్పైర్ మనాక్, 52వ బాల వైజ్ఞానిక ప్రదర్శన పండగ అట్టహాసంగా ప్రారంభమైంది.జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే స్థానిక ఎమ్మెల్యే కోవ లక్ష్మి,డీఈవో ఎస్.యాదయ్యతో కలిసి ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన జిల్లా కలెక్టర్ విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. సైన్సు, గణితములను ఇష్టపడి చదివినవారు తమ సృజనతో నిత్య జీవితంలో ఎదురయ్యే సమస్యలకు త్వరగా పరిష్కారం చూపగలగుతారన్నారు. నేను కూడా సైన్స్ గణితంలో వందకు వంద మార్కులు తెచ్చుకున్న



విద్యార్థినేనని తెలిపారు. యుపిఎస్సీ ఇంటర్వ్యూలో సైన్సు, గణితం విద్యార్థిగా సమస్యలకు సత్వర పరిష్కారం చూపుతానని




సమాధానమిచ్చి ఐఏఎస్‌గా ఎంపికయ్యానన్నారు.సమస్యకు పరిష్కారం చూపడం, ఆలోచన చేయడానికి సైన్స్, గణితము ఎంతగానో దోహదపడతాయన్నారు. ఇక్కడ ఏర్పాటుచేసిన జిల్లా వైజ్ఞానిక సదస్సు లో భాగస్వాములైన విద్యార్థులు భావిశాస్త్రవేత్తలుగా ఎదగేలా ప్రతిభ చాటాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర, జాతీయ స్థాయిలో మన జిల్లా ఖ్యాతిని పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కోవలక్ష్మి మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి బాధ్యతాయుత పౌరులన్నారు.విద్యార్థులు విజ్ఞానంతో పాటు భారతీయ సంస్కృతిని అందిపుచ్చుకోవాలని సూచించారు. విద్యా అవకాశాలను మెరుగుపరచడం కోసం ప్రభుత్వాలు వసతులను కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.యాదయ్య మాట్లాడుతూ వైజ్ఞానిక ప్రదర్శన ఏర్పాటు ప్రాముఖ్యతను వివరించారు.అనంతరం ఏర్పాటుచేసిన ప్రదర్శనశాలలను ఎమ్మెల్యే కోవ లక్ష్మి , డిఈఓ యాదయ్య తో కలిసి జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే ప్రారంభించారు. ప్రతి ప్రాజెక్టును పరిశీలించి ఆసక్తితో ప్రాజెక్టు గురించి విద్యార్థులు నడిగి తెలుసుకున్నారు. సూచనలు చేశారు. ప్రారంభ కార్యక్రమంలో విద్యార్థులచే ప్రదర్శింపబడిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.కార్యక్రమంలో డిపార్ట్మెంట్ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ దిల్లీ సీనియర్ అసోసియేట్ శుభదీప్ బెనర్జీ పాల్గొని ఇన్ స్పైర్ ఉద్దేశాన్ని వివరించారు. నిర్వాహక కమిటీ ప్రముఖులు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కె. శ్రీదేవి , సెయింట్ మేరీ పాఠశాల ప్రిన్సిపల్ త్రిష్యమ్మ, కాగజ్నగర్ ఎంఈఓ వాసాల ప్రభాకర్, డిఈఓ కార్యాలయం ఎఫ్ఏవో జె.దేవాజీ, ఏసీజీఈ ఉదయ బాబు, ఆసిఫాబాద్ ఎంఈఓ ఆర్ .సుభాష్, ఏసీఎంఓ ఉద్ధవ్, కార్యక్రమ కో కన్వీనర్ ,జిల్లా సైన్స్ అధికారి కటకం మధుకర్, జిల్లాలోని అన్ని ఉపాధ్యాయ సంఘాల అధ్యక్షులు వేదికను పంచుకున్నారు. సమన్వయకర్తలుగా ధర్మపురి వేంకటేశ్వర్లు,యు.ఎన్.చారి, కే.ఊశన్న వ్యవహరించారు.



## ప్రభుత్వ వసతి గృహాల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్



**నిర్మల్ నవంబర్ 28, సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వ వసతి గృహాల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ అధికారులను ఆదేశించారు.గురువారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశం మందిరంలో విద్యాశాఖ అధికారులు, కేజీబీవీల ప్రత్యేక అధికారులు, హెడ్ కుక్ లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని కేజీబీవీ లలో చదివే ప్రతి విద్యార్థికి మెనూ ప్రకారం నాణ్యమైన, రుచికరమైన భోజనాన్ని అందించాలని ఆదేశించారు. ప్రభుత్వపు ఎస్ఓపి నిబంధనలను పాటిస్తూ ఆహారాన్ని వండాలన్నారు. మండలాల వారిగా కేజీబీవీ లలో ఉన్న విద్యార్థుల సంఖ్య, వారికి అందిస్తున్న భోజన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. వంటకు నాణ్యమైన కూరగాయలు, సరుకులు మాత్రమే వినియోగించాలన్నారు. కూరగాయల సరఫరాదారులు వసతిగృహాలకు నాణ్యమైన కూరగాయలు, చికెన్, మటన్, కోడిగుడ్లు, అరటి పండ్లు ఇతర సరుకులను సరఫరా చేయాలన్నారు. సరఫరాదారులు అందించిన వస్తువుల నాణ్యతను ప్రత్యేకాధికారులు పరిశీలించి, వస్తువుల నాణ్యత సరిగా లేనట్లయితే వాటిని తిరిగి వెనక్కి పంపించాలని తెలిపారు. కుళ్ళిన, నిల్వ ఉంచిన కూరగాయలు, చికెన్, మటన్, కోడిగుడ్లను ఎట్టి పరిస్థితుల్లోనూ వంటకు ఉపయోగించరాదన్నారు. అన్ని సరుకులను పరిశుభ్రంగా, ఎప్పటికప్పుడు సరఫరా చేయాలని తెలిపారు. కూరగాయలను నేరుగా నేలమీద ఉంచకుండా తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. వంటకు ముందు కూరగాయలను ఉప్పు నీటితో కడగాలని సూచించారు. పుచ్చులు, పురుగులు ఉన్న కూర గాయలను వంటకు ఉపయోగించరాదన్నారు. వంటగది, స్టోర్ రూమ్, డైనింగ్ హాలును ఎప్పటికప్పుడు శుభ్రపరచుకోవాలన్నారు. వంట గదిలో దోమలు, ఈగలు, పురుగులు, బొద్దింకలు, బల్లులు, ఇతర కీటకాలు వ్యాపించకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వంట మనుషులు ఇప్పటికప్పుడు వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ, వంటకు ముందు చేతులు, కాళ్లను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వంట చేసే సమయంలో తప్పనిసరిగా హెడ్ క్యాప్, మాస్క్, ఆప్రాన్ ధరించాలన్నారు. వంట పాత్రలను డిష్ వాషర్లతో ఒకటికి రెండుసార్లు శుభ్రపరచాలన్నారు. వసతిగృహాల్లోని నీటి తొట్టెలను వెంట వెంటనే శుభ్రపరచాలని తెలిపారు. విద్యార్థులకు పరిశుభ్రమైన తాగునీటిని మాత్రమే అందించాలన్నారు. బియ్యం, పప్పు దినుసులను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలన్నారు. వంట సరుకులు వసతి గృహానికి రాగానే వస్తువుల గడువు తేదీ ప్రత్యేక రిజిస్టర్లలో నమోదు చేసి ఎప్పటికప్పుడు తనిఖీ చేసుకుంటూ ఉండాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ గడువు తీరిన వస్తువులను వంటకు ఉపయోగించరాదని తెలిపారు. విద్యార్థుల శారీరక దృఢత్వానికై అందిస్తున్న రాగి జావా నాణ్యవంతంగా ఉండాలన్నారు. మరుగుదొడ్లను, వసతి గృహ పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ పరిశుభ్రతను పాటించాలని తెలిపారు. ప్రతి వసతి గృహంలో 24 గంటల పాటు వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటూ విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిలను పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించడంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.అనంతరం జిల్లాలోని 18 కేజీబీవీలకు రెండేసి చొప్పున మొత్తం 36 ఇన్సునరేటర్ పరికరాలను అదనపు కలెక్టర్ చేతుల మీదుగా విద్యాశాఖ అధికారులకు అందజేశారు. ఇన్సునరేటర్ పరికరాలను అందించుటకు చొరవ చూపిన జిల్లా కలెక్టర్‌కు ఈ సందర్భంగా అధికారులు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాధికారి పి. రామారావు, అధికారులు సలోమి కరుణ, పద్మ, వెంకటరమణ, లింబాద్రి, అన్ని కేజీబీవీల ప్రత్యేక అధికారులు,వంట మనుషులు,సరుకుల సరఫరాదారులు,ఇతరఅధికారులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి బాక్సింగ్ క్రీడలలో బెల్లంపల్లి సిఓఈ విద్యార్థి

**బెల్లంపల్లి, నవంబర్ 28, సూర్య మేజర్ న్యూస్:**

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల సెంట్రల్ ఆఫ్ ఎక్సలెన్సీ నుంచి పాఠశాల క్రీడా సమైక్య అండర్ 14 విభాగంలో బాక్సింగ్ లో జాతీయ స్థాయికి ఎంపికైన క్రీడాకారుని బెల్లంపల్లి ఎసిపి



ఏ.రవికుమార్ శాలువా కప్పి ,సెంట్రల్ ఆఫీస్ చరవాణి ద్వారా అభినందనలు తెలిపారు. మంచిర్యాల జిల్లా ఎస్ జి ఎఫ్ సెక్రటరీ ఫణి రాజా ఆల్ ది బెస్ట్ చెప్పారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ క్రీడల వల్ల అనేక రకాల నాయకత్వ లక్షణాలు మరియు క్రమశిక్షణ అవలంబిస్తుందని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఐస్ ప్రిన్సిపాల్ ఎస్.విజయ సాగర్, వ్యాయామ ఉపాధ్యాయులు అల్లూరి వామన్ మరియు ముచ్చకుర్తి రాజశేఖర్ ఉపాధ్యాయ బృందం విద్యార్థికి అభినందనలు తెలిపారు.

## బాల్క సుమన్ ఆధ్వర్యంలో 29 వ తేదీన బీఆర్ఎస్ పార్టీ నిర్వహించనున్న దీక్ష దివస్

**రామకృష్ణాపూర్, నవంబర్ 28, సూర్య మేజర్ న్యూస్.**

తెలంగాణ మలి దశ ఉద్యమాన్ని మలుపు తిప్పి, ఉద్యమ చరిత్రపై చెరిగిపోని సంతకం చేసిన మహానాయకులు కేసీఆర్ అని, రామకృష్ణాపూర్ బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కంభగోని సుదర్శన్ గౌడ్ గురువారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన




కార్యకర్తల సమావేశంలో అన్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..తెలంగాణ ఉద్యమాన్ని మలుపు తిప్పిన 2009 నవంబర్ 29 న కేసీఆర్ చేపట్టిన నిరాహార దీక్షను మరొక్కసారి యాది చేసుకుంటూ బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నవంబర్ 29న మంచిర్యాల జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు దీక్ష దివస్ కార్యక్రమం మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్ సారాద్యంలో నిర్వహించ బడునని ఈ యొక్క కార్యక్రమానికి క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల కౌన్సిలర్సు.కో ఆప్షన్ సభ్యులు.వార్డు ఇన్చార్జ్ లు కార్యకర్తలు ప్రజలు తదితరులు అందరు పాల్గొనవలసిందిగా తెలియడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కంభగోని సుదర్శన్ గౌడ్.కౌన్సిలర్స్ పోగుల మల్లయ్య.రేవల్లి ఓదెలు.జిలకర మహేష్. బోయినపల్లి అనిల్ రావు.రమిడి కుమార్. జక్కన్నబోయిన కుమార్. యూత్ నాయకులు మూర్తి. సతీష్.క్రాంతి.రమేష్ రెడ్డి.వెంకటేష్.విద్యార్థి నాయకులు అభిలాష్.చంద్ర కిరణ్.అజయ్.రవి తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శనియుడు లహుజీ సాల్వే

**నార్నూర్ నవంబర్ 28 సూర్య మేజర్ న్యూస్**

లహుజీ సాల్వే నేటి తరానికి ఆదర్శనీయుడని సర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బానోత్ గజానంద్ నాయక్ అన్నారు. 230వ జయంతి సందర్భంగా నార్నూర్ మండల కేంద్రంలో లహుజీ సాల్వే విగ్రహం వద్ద జెండా ఎగరవేశి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో అన్నా భావు సాఠె కమిటీ రాష్ట్ర అధ్యక్షులు, దళిత రత్న నర్సింగ్ మోరే, పి ఏ సి స్ ఇంచార్జి చైర్మన్ సురేష్ ఆడే, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ షేక్ దాదే ఆలీ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దేవరావ్ లోఖండే, లహుజీ సాల్వే కమిటీ మండల అధ్యక్షులు రాజ్ పంగే గణేష్,కావ్వాల్ సంఘం అధ్యక్షులు వసంత్ ఆడే, సయ్యద్ ఖాసీం, ఫెరోజ్ ఖాన్, దిగంబర్ గాయాకవాడ్, రాము జీవాలే, షేక్ అహ్మద్, అన్నా భావు సాఠె మండల అధ్యక్షులు కోర్రాల మహేందర్,మన్ను, బరకుంబ్ రాజు,కౌసర్, డాక్టర్.గణేష్, మాజీ వార్డ్ మెంబర్ చౌహన్ రాజు, గుంజ చిన్నయ, బర్కుంబే మారుతీ, జాదవ్ విలాస్,బర్కుంబే సునీల్, జాదవ్ కైలాష్ మరియు సమాజ బంధువులు ఉన్నారు.

### సమగ్ర సర్వే ఆన్ లైన్ డేటా ఎంట్రీని

# ఎలాంటి తప్పులకు తావు లేకుండా

### ప్రతి కుటుంబ వివరాలను నమోదు చేయాలి

### - జిల్లా పాలనాధికారి రాజర్షి

**ఆదిలాబాదు,28నవంబర్,సూర్య మేజర్ న్యూస్**

సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్యా,ఉపాధి,కులగణన, సమగ్ర సర్వే ఆన్ లైన్ డేటా ఎంట్రీని ఎలాంటి తప్పులకు తావు లేకుండా ప్రతి కుటుంబ వివరాలను నమోదు చేయాలని జిల్లా పాలనాధికారి



రాజర్షి షా అన్నారు.గురువారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీకళాశాల ఆర్ట్స్ అండ్ కామర్స్, విద్యార్థి కళాశాల, సంజయ్ గాంధీ పాల్ టెక్నిక్ కళాశాలలను జిల్లా పాలనాధికారి రాజర్షి షా ఆకస్మికంగా సందర్శించి కొనసాగుతున్న సర్వే డేటా ఎంట్రీ ప్రక్రియ ను సునిశితంగా పరిశీలించారు. డేటా ఆపరేటర్లు తప్పులు లేకుండా ఎంట్రీ చేయాలని సూచించారు.డేటా ఎంట్రీ చేసేటప్పుడు ఎన్యుమరేటర్ తప్పని సరిగా దగ్గర ఉండి నమోదు చేయించాలని , సర్వే డేటా ఎంట్రీలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ప్రతి కుటుంబ వివరాలను క్షుణ్ణంగా, సజావుగా ఆన్లైన్లో నమోదు చేయాలని డేటా ఆపరేటర్లకు దిశ నిర్దేశం చేశారు. ఈ ప్రక్రియ పై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఇందులో ఆర్డిఓ. వినోద్ కుమార్, మున్సిపల్ కమిషనర్ సివివి. రాజు, తహసిల్దార్ శ్రీనివాస్, సంబంధిత అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

### పసుపు పంటపై రైతులకు అవగాహన

**సోన్, నవంబర్ 28 సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని బొప్పారం గ్రామంలో గురువారం పసుపు పంటపై రైతులకు అవగాహన కల్పించారు. అవగాహన సదస్సు పసుపు



పరిశోధన కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త మహేందర్ మాట్లాడుతూ పసుపు పంటలు ఆధునిక పద్ధతులను అవలంబించడం వల్ల అధిక దిగుబడులను సాధించవచ్చని తెలిపారు. అనంతరం జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్ మాట్లాడుతూ రైతులు ఎప్పటికప్పుడు శాస్త్రవేత్తల, అధికారుల సూచనలు పాటించాలని తెలిపారు. అలాగే జిల్లా ఉద్యాన అధికారి రమణ మాట్లాడుతూ పసుపు పంట కోసిన తర్వాత సరియైన మార్కెటింగ్ పద్ధతులు అవలంబించాలని తెలిపారు. అధికంగా ఎరువుల వాడకం పురుగుమందుల వాడకాన్ని తగ్గించి సహజ పద్ధతిలో అధిక దిగుబడులను సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ డి ఏ భాస్కర్,ఏవో వినోద్ కుమార్, హెచ్ ఓ మౌనిక, ఏఈవోలు ఉమామహేశ్వరి, ప్రగతి, రైతులు తిరుపతిరెడ్డి, గంగన్న, శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### జాతర సందర్భంగా ధ్వజస్తంభ జండా ఆవిష్కరించి జిల్లా డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్

**కౌటాల , సూర్య మేజర్ న్యూస్**

కౌటాల గ్రామంలోని కంకాలమ్మ జాతర కొమురం భీం జిల్లా కౌటాల గ్రామంలోని స్వయంభూ శ్రీ కేతేశ్వర – కంకలమ్మ దేవి అమ్మవార్ల జాతరకు భారతీయ జనతా పార్టీ కొమురం భీం జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ జాతర సందర్భంగా ధ్వజస్తంభ జండా ఆవిష్కరించిన మరియు 2025 క్యాలెండర్ ఆవిష్కరించ్చరు ఈ కార్యక్రమంలో జాతర కమిటీ సభ్యులు సల్వా కనకయ్య, రాములు,సత్తయ్య,రాజేందర్,శైలేష్,తదితరులు పాల్గొన్నారు.



### డి.హెచ్.పి.ఎస్ 2వ జాతీయ

## మహాసభలను విజయవంతం చేయండి

### - డిహెచ్పిఎస్ జిల్లా కార్యదర్శి: దేవి పోచన్న

**రామకృష్ణాపూర్, నవంబర్ 28, సూర్య మేజర్ న్యూస్.**

రామకృష్ణాపూర్ యూనియన్ కార్యాలయంలో డిహెచ్పిఎస్ రెండవ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలనీ నాయకులు కరపత్రం విడుదల చేయడం జరిగింది, ఈ సందర్భంగా డి. హెచ్ పి.ఎస్ జిల్లా కార్యదర్శి దేవి పోచన్న, డి హెచ్ పి ఎస్ రాష్ట్ర సమితి




సభ్యులు నక్క వేంకటస్వామి మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా దళితులను ఆర్థికంగా, రాజకీయ, సామాజిక, కుల వివక్షత, కుల నిర్మూలన కొరకు, ఎస్సీ సబ్ ప్లాన్ దేశవ్యాప్తంగా అమలు చేయాలని, దళితుల అభివృద్ధికి కేటాయించిన నిధులు దారి మళ్లించకుండా స్వయ ఉపాధి పథకాలు అమలు చేయాలని కోరుతూ దేశవ్యాప్తంగా ఆందోళన, పోరాటాలు నిర్వహించుటకు, భవిష్యత్ కార్యాచరణను రూపొందించుకొని దేశవ్యాప్తంగా నిర్మాణ ప్రతిష్టను పెంపొందించుకోవడానికి 2025 జనవరి 5, 6, 7, తేదీల్లో మొక్షగుండం విశ్వేశ్వరయ్య భవన్, ఖైరతాబాద్, హైదరాబాదులో అఖిల భారత దళిత హక్కుల ఉద్యమం (ఏఐడిఆర్ఎం) రెండవ జాతీయ మహాసభలు జరుగుతున్నాయని ఈ సభలకు మంచిర్యాల జిల్లా నుండి దళితులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు, ఈ కార్యక్రమంలో డి హెచ్ పి ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మారపెల్లి రవి జిల్లా నాయకులు మిట్టపల్లి పోలు, మామిడి గోపి సిరికొండ రాయమల్లు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### కౌటాలలో ఘనంగా

# మహాత్మ జ్యోతిరావు పూలే

## 134వ వర్ధంతి వేడుకలు

**కౌటాల , సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిరావు పూలే 134వ వర్ధంతిని పురస్కరించుకుని బస్టాండ్ ఆవరణలో ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద వర్ధంతిని గురువారం ఘనంగా నిర్వహించారు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదే వసంత్ రావ్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సామాజిక ఉద్యమ పితామహుడు మహాత్మా అని బిరుదు పొందిన మహనీయుడు ఆయన వర్ధంతి, జయంతిని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలి. విద్యా లేనటువంటి రోజుల్లో తన సతీమణికి విద్యను నేర్పి విద్యను అందించిన గొప్ప మహనీయుడు మన జ్యోతిరావు పూలే దంపతులు కాబట్టి వారి ఆచార అలవాట్లను ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ కులాలందరూ అలవరుచుకోవాలని అన్నారు. వర్ధంతి కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు–ఆదే నాందేవ్, కొట్రాంగే భీంరావ్-పోలిట్ బ్యూరో సభ్యులు,నీకోడే గంగారాం-మండల అధ్యక్షులు,సెండే నాందెవ్-మండల ఉప అధ్యక్షులు,సెండే ముక్తేశ్వర్-మండల యూత్ అధ్యక్షులు,ఆదే శ్రీనివాస్ – ముత్తంపేట్ మాజీ సర్పంచ్,ఆదే బాపురావు,ఆదే చందు, నాగోషే గణపతి,మోర్లె పాండురంగ్, లెండుగురే శంకర్, మోర్లె సంగీత్ రావ్, వడాయి నగేష్ తదితరులు పాల్గొన్నారు.



### ప్రమాదల బారిన పడకుండా

### రోడ్డు భద్రత నియమాలు పాటించాలి- ఎస్సై రాజశేఖర్

**మందమర్రి, నవంబర్ 28, సూర్య మేజర్ న్యూస్.**

ప్రమాదల బారిన పడకుండా ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని పట్టణ ఎస్ఐ శివనీతి రాజశేఖర్ విజ్ఞప్తిచేశారు. గురువారం పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో నిర్వహించిన సేఫ్ ఇండియా అవగాహన సదస్సుకు ఎస్సై ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ అజాగ్రత్తగా వాహనాలు నడపడంతో ప్రమాదాలు జరిగి అమూల్యమైన జీవితాలను కోల్పోవలసి వస్తుందని




అన్నారు. ప్రమాదాల్లో పెద్దదిక్కుని కోల్పోతే కుటుంబం మొత్తం రోడ్డున పడుతుందన్నారు. కాబట్టి ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని కారులు నడిపేవారు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని, అతివేగం అనంతదాయకమని ఫోన్లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయవద్దని సూచించారు. రహదారి భద్రతా నియమాలు ప్రజలు తమ బాధ్యతగా భావించి, ట్రాఫిక్ నిబంధనలను పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని ఆయన స్పష్టం చేశారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ ఎం రమేష్ మాట్లాడుతూ



స్వయంకృతాపరాధం వల్లే అధికంగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మైనర్ లు వాహనాలు నడపకుండా పోలీసుశాఖ దృష్టి సారించి రోడ్డు ప్రమాదాలు జరగకుండా నివారించడంలో పట్టణ పోలీసులు బాధ్యతా యుతంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఈ మేరకు రహదారి భద్రతా నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించిన పాఠశాల ప్రిన్సిపాల్ ను ఎస్సై తోపాటు శ్రీ చైతన్య విద్యా సంస్థల చైర్మన్ మల్లెంపల్లి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఏజీఎం అరవింద్ రెడ్డి, కోఆర్డినేటర్ నాగరాజు లు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ ఇలియాజ్, సి బ్యాచ్ ఇంచార్జి సంపత్, ప్రైమరీ ఇంచార్జి సునీత, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

### రాష్ట్ర సాప్టు బాల్ పోటీలకు

### ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా జట్టు ఎంపిక

**బెల్లంపల్లి, నవంబర్ 28, సూర్య మేజర్ న్యూస్:**

జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం బెల్లంపల్లి పట్టణంలోని ఏ ఎం సీ నెంబర్ –2 సింగరేణి క్రీడా మైదానంలో అండర్ 17 సాప్టు బాల్ రాష్ట్ర పోటీల్లో పాల్గొనే అదిలాబాద్ జిల్లా జట్టు ఎంపిక పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను ఎంఈవో పోచయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు గెలుపు ఓటములను స్పూర్తిగా తీసుకొని గెలుపు కోసం తప్పించాలన్నారు. పలు జిల్లాల క్రీడాకారులు పోటీల్లో హోరా హోరీ గా తలపడ్డారు. ఈ పోటీల్లో 150 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లాల ఎస్జీఎఫ్ సెక్రటరీ ఫనిరాజు,వెంకటేష్ సీనియర్ పీజికల్ డైరెక్టర్లు గోపాల్,బండి రవితో పాటు పలువురు పీఈటీలు ఎస్ కె రాజ్ మహ్మద్,ఎండీ చాంద్ పాషా పెద్ద సంఖ్యలో క్రీడాకారులు పాల్గొన్నారు.



# యోగా తోనే సంపూర్ణ ఆరోగ్యం

## - ప్రతీ పాఠశాలలో విద్యార్థులకు యోగా నేర్పించాలి

## - జిల్లా పాలనాధికారి రాజర్షి షా

**ఆదిలాబాదు టౌన్,28నవంబర్,సూర్య మేజర్ న్యూస్**

ప్రతి ఒక్కరు యోగాను దినచర్యలో భాగం చేసుకోవాలని, ప్రతీ పాఠశాలల్లో విద్యార్థులకు యోగా శిక్షణ కార్యక్రమాలు



నిర్వహించాలని జిల్లా పాలనాధికారి రాజర్షి షా అన్నారు.గురువారం జిల్లా కేంద్రం లోని రిమ్స్ ఆసుపత్రిలో ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో యోగా శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించి జ్యోతి ప్రజ్వలన గావించారు. ఈ సందర్భంగా జిల్లా పాలనాధికారి మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన జీవితానికి యోగా ఎంతో ముఖ్యమని, ప్రతి ఒక్కరూ నిత్యజీవితంలో యోగాను భాగం చేసుకొని ఆరోగ్యంగా జీవించాలని



అన్నారు.ఆయుష్ సేవలు ప్రతీ పాఠశాలలకు ఎంతో అవసరమని, అందుకు పాఠశాల,కళాశాలలో యోగా శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు.యోగాతో మానసిక, శారీరక ప్రశాంతత కలుగుతుందని,విద్యార్థులు,యువత సద్వినియోగపరచుకొని యోగా సాధన చేయాలన్నారు. నిత్యం యోగా సాధనతో అనేక రకాలైన దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలను నయం చేసుకోవచ్చని,రోగ నిరోధక శక్తి పెంపొందుతుందని తెలిపారు.అనంతరం యోగాసనాలను తిలకించారు.ఈ కార్యక్రమంలో రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్, జిల్లా వైద్యాధికారి నరేందర్ , డాక్టర్ చందు, ఆయుష్ విభాగపు వైద్యాధికారి వాణి, సుధాకర్ , వైద్యాధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నూతన ప్రభుత్వ ఉద్యోగులకు సన్మానం

**తలమడుగు నవంబర్ 28 సూర్య మేజర్ న్యూస్:**

ప్రభుత్వ కొలువులు సాధించిన విద్యార్థులను మిగతా విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని ఉద్యోగుల సంఘం అధ్యక్షులు మురళీధర్ అన్నారు.తలమడుగు మండలంలోని బరంపూర్ గ్రామంలో గల ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇటీవల ప్రభుత్వ కొలువులు సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలియజేస్తూ గ్రామంలోని రైతు వేదికలో ఇటీవల టీచర్ కొలువు లు సాధించిన షేర్ల అఖిల్, ఆఫియా నిగర్, ను పోలీస్ కొలువు సాధించిన మారం సాయి నీ అలాగే మెడిసిన్ సీట్ సాధించుకున్న ఎల్టి రుత్విక్ రెడ్డి లను ఘనంగా వారిని శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇలాంటి వాళ్లను చూసి మరింత మంది విద్యార్థులు కొలువులు సాధించుకోవాలని తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు గ్రామానికి మండలానికి జిల్లాకు ఉన్నతమైన పేరును తీసుకురావాలని ఎంప్లాయ్ అసోసియేషన్ బరంపూర్ వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో గ్రామ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు మేకల మురళీధర్, ప్రధాన కార్యదర్శి ముజీబ్, గ్రామ పెద్దలు కేదారేశ్వర్ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ ప్రతాప్ వీడిసి చైర్మన్ శ్రీనివాస్ రంజిత్ రెడ్డి ఆశన్న ఉద్యోగ సంఘం సభ్యులు నారాయణరెడ్డి నర్సింలు నగేష్ మహేందర్ రాజేశ్వర్ శ్రీనివాస్ గ్రామస్తులు విద్యార్థులు పాల్గొన్నారు.




# ఆదివాసులు అభివృద్ధి విద్యాతోనే సాధ్యం

## ఆసిఫాబాద్ డి ఎస్ పి కరుణాకర్

**జైనూర్ నవంబర్ 28 సూర్య మేజర్ న్యూస్**

విద్యాతోనే ఆదివాసుల అభివృద్ధి సాధ్యమని ఆసిఫాబాద్ డి ఎస్ పి కరుణాకర్ అన్నారు. జైనూర్ మండలము మార్లవాయి గ్రామానికి చెందిన ఆదివాసీ యువకుడు ఆత్రం ప్రభాకర్ పాక్షిక అంధత్వముతో



ఉండి,కూడా టెట్‌లో ఉతిర్నుడై డిఎస్‌సికి సన్నద్ధం అవుతుందటముతో.చదవడానికి ఇబ్బంది పడుతున్న విషయాన్ని గ్రహించి, ఆత్రం ప్రభాకర్ ల్లో ఉన్న పట్టుదలను గమనించి అతని ప్రిపరేషన్ కు ఉపయోగపడే మాగ్నిఫైడ్ గ్లాస్ సెట్ ను హైమన్ డార్ఫ్ లైబ్రరీ స్టడీ సర్కిల్ యందు అందచేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కంటి చూపు సరిగా లేకపోయినా పట్టుదలతో చదివి డిఈ,డి,టెట్‌లో క్వాలిఫై కావడం.అతి తక్కువ మార్కులతో ఉపాధ్యాయ నియామక కొలువు కోలిపోయిన.కొంగిపోకుండా మనోధర్యంతో మళ్లీ తన ప్రిపరేషన్ ని మొదలుపెట్టి ప్రభుత్వ ఉపాధ్యాయ కొలువు సాధించేవరకు.అందరికీ పూర్తిదాయకంగా ముందుకు సాగుతున్న ఆత్రం ప్రభాకర్ కి పోలీస్ శాఖ అండగా ఉంటుందని, తన ప్రేపరేషన్ కు కంటి చూపు సరిగా లేక ఇబ్బందిగా ఉందని అక్షరాలు పెద్దగా కనిపించేందుకు చదివేందుకు పెద్ద బూతద్దము కూడిన మాగ్నిఫైడ్ రీడింగ్ గ్లాస్ కావాలని స్ఐ రామారావు కు తెలపడముతో తను తెప్పించగా ఈరోజు డార్ఫ్ లైబ్రరీ సర్కిల్ యందు అందించాము,అదేవిధముగా టెట్ , డిస్సికి ప్రిపేర్ అయ్యో ఆదివాసీ యువతీ యువకులకు త్వరలో మెటీరియల్ అందచేస్తామని తెలిపారు.ప్రభాకర్ మాట్లాడుతూ కష్టపడుతున్న విధానాన్ని గమనించి నాకు సాయం అందించిన పోలీస్ శాఖ బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు.ఈ కార్యక్రమములో జైనూర్ సీఐ రమేష్, గ్రామ ఉపాధ్యాయుడుకనక వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## అన్నదాతలకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పనుంది

**జైనూర్ ,నవంబర్ 28 సూర్య మేజర్ న్యూస్**

జైనూర్ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ అన్నదాతలకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పనుంది అన్నారు. గురువారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్ ముఖీద్ తో కలిసి విలేకర్ల సమావేశంలో మాట్లాడారు.రూ.2లక్షల రుణమాఫీ వివిధ కారణాల వల్ల కానీ వారికి నవంబర్ 30 వరకు మాఫీ అయితదని తెలిపారు రైతుభరోసా కోసం ఎదురుచూస్తున్న రైతులకు సంక్రాంతి కానుకగా పెట్టుబడి ప్రభుత్వం సాయాన్ని అందించనుంది. రైతుబంధు పేరుతో బీఆర్ఎస్ హయాంలో ఎకరానికి రూ. 5 వేలు ఇవ్వగా రైతుభరోసా పేరుతో కాంగ్రెస్ సర్కారు జనవరిలో రెండో పంటకు యాసంగి ఎకరానికి రూ. 7,500 చొప్పున పంపిణీ చేయాలని నిర్ణయించింది. అని పేర్కొన్నారు ఈ మేరకు డిసెంబరు రెండో వారంలో నిర్వహించే శాసనసభ సమావేశాల్లో విధివిధానాలు ఖరారు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది అని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకొచ్చి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా పాలమూరులో రైతుసదస్సు నిర్వహిస్తున్నారు. ఈనెల 30న నిర్వహించే ఈ సదస్సు సందర్భంగా 4లక్షల మంది రైతులకు రుణమాఫీ బకాయిలు చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అని అన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ పాలకవర్గ సభ్యులు పంద్ర షేకు, మన్నాడీ లింగు, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు పేందుర్ ప్రకాష్, కుమ్రా భుజంగరావు, మాజీ డైరెక్టర్ కనక గంగారాం, మాజీ ఎంపిటిసి రమేష్ , తదితరులు ఉన్నారు.



# మహాత్మ జ్యోతిబాపూలే వర్ధంతి

**చింతలమానేపల్లి, నవంబర్ 28, సూర్య మేజర్ న్యూస్**

డబ్బా, బారెగూడ గ్రామంలో గురువారం మహాత్మ జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి వేడుకలను పురస్కరించుకుని ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాలి సంఘం మండల అధ్యక్షులు నికోడే బాపురావు, గ్రామ అధ్యక్షులు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్లె శ్రీనివాస్ మాట్లాడుతు సామాజిక ఉద్యమ పితామహుడు మహాత్మ



జ్యోతిబాపూలే అని మహాత్మ జ్యోతిబాపూలే 134 వర్ధంతిని పురస్కరించుకొని మహాత్మ జ్యోతిరావు పూలే దంపతుల విగ్రహాలకు పూలమాలలు అర్పించినట్లు తెలిపారు.1848 నుండి 1897 వరకు మహాత్మ జ్యోతిబాపూలే దంపతులు స్త్రీ విద్య కోసం, సమ సమాజ నిర్మాణం కోసం, సామాజిక న్యాయం కోసం, బడుగు బలహీన వర్గాలకు అభ్యున్నతి కోసం ఆజన్మాంతం కృషిచేసిన గొప్ప సంఘసంస్కర్తలని వారి సేవలను గుర్తించి ప్రభుత్వం వారికి భారతరత్నతో గౌరవించాలని కోరారు.పూలే దంపతుల సేవలను విస్తృతంగా ప్రచారం చేసి సామాజిక న్యాయం కోసం ప్రభుత్వాలు పాటుపడాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జ్యోతిబాపూలే వర్ధంతిని చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతి జనవరి 3, వర్ధంతి మార్చ్ 10 నీ కూడా అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు.అనంతరం వాంకిడి మండలంలో పుడ్ పాయిజన్‌తో మృతి చెందిన విద్యార్థిని చౌదరి శైలజ హత్మకు చాంతిచెకురాలని 2నిమిషాలపాటు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో మాలి సంక్షేమ సంఘం నాయకులు, యువజన సంఘం నాయకులు, యువకులు, గ్రామ పెద్దలు, గ్రామస్థులు తదితరులు పాల్గొని మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.

## ఖానాపూర్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన జిల్లా డీఎస్పీ

**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ :**

ఖానాపూర్ పోలీస్ స్టేషన్ ను గురువారం నిర్మల్ డీఎస్పీ గంగారెడ్డి సందర్శించి తనిఖీ చేశారు. ముందుగా పోలీస్ స్టేషన్ సిబ్బందితో పరేడ్ నిర్వహించినారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ లో పలు రికార్డులను, మరియు సిడి ఫైల్ లను పరిశీలించారు. అనంతరం



పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటరు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ సిబ్బంది అందరు కూడా ఆరోగ్యంగా ఉండి ఫిట్నెస్ కాపాడుకోవాలని, చెడు అలవాట్లకు, వ్యసనాలకు దూరంగా ఉండాలని, తమ వీధుల పట్ల సక్రమంగా మరియు అప్రమత్తంగా ఉండి ప్రజలకు జవాబుదారీ తనంగా తమ విధులను నిర్వహించాలని సిబ్బందికి సూచించారు.ఇందులో నిర్మల్ డీఎస్పీ ఎ.గంగారెడ్డి తో పాటు ఖానాపూర్ సీఐ, ఐ సైదారావు , ఎస్ఐ గైక్వాడ్ రాహుల్ , పలు మండలాల ఎస్సై లు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పందిని అతమార్చిన ఇద్దరి పైన కేసు నమోదు చేసిన ఎఫ్ఆర్ఓ దయాకర్

**వేమనపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని బొడ్డుగూడెం గ్రామ శివారులో పెంపుడు కుక్కలతో పందిని హతమార్చిన గుడి మేత చంద్రయ్య. ఆత్రం బాబ ఇద్దరు పైన కుశన్ పల్లి ఎఫ్ ఆర్ ఓ దయాకర్ గురువారం కేసు నమోదు చేసినట్లు తెలిపారు ఒక్కరు పరారీలో ఉన్నట్లు పంది మాంసం వద్ద ఎవరెవరు ఉన్నారు అని విచారణ చేపడుతున్నట్లు తెలిపారు సెక్షన్ అధికారి బేగ్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
శుక్రవారం 29 నవంబర్ 2024

## మాదక ద్రవ్యాలను నిర్మూలిద్దాం -బంగారు భవిష్యత్తును నిర్మించుకుందాం

**తానూర్,నవంబర్ 28,సూర్య మేజర్ న్యూస్**

తానూర్ మండలం బోసి గ్రామంలోని జిల్లా పరిషత్ సెకండరీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో "యువత-మత్తుకు చిత్తు"అనే కార్యక్రమంలో భాగంగా మాదకద్రవ్యాల పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఉత్తర తెలంగాణ ఇన్చార్జి చైర్మన్ డాక్టర్ సాప పండరి మాట్లాడుతూ యువత మత్తు పానీయాలకు బానిసలు అవుతున్నారని,తల్లిదండ్రుల ఆశలను అడియాశలు చేస్తు సిగరెట్,గంజాయి,గుట్కా, తంబాకు,వైన్,కొకైన్,వైట్నర్ వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడి ఆత్మహత్యలకు పాల్పడుతూ తల్లిదండ్రులకు కడుపుకోత మిగిలిస్తున్నారని.కావున మాదకద్రవ్యాలకు విద్యార్థులు,యువత దూరంగా ఉండాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన భైంసా మండలం మాటేగాం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ లక్ష్మణరావు పటేల్ మాట్లాడుతూ నేటి బాలలే-రేపటి పౌరులని, అనవసరమైన వ్యసనాలకు లోనై కుటుంబాలు అస్తవ్యస్తం చేస్తున్నారని,వ్యసనాలకు దూరంగా ఉండాలని తెలియజేశారు.అదేవిధంగా సోషల్ జస్టిస్ ఫర్




వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ముధోల్ నియోజకవర్గ వైస్ చైర్మన్ వాల్కోడ్ పెంటాజీ మ్యాజిక్ అండ్ మ్యూజిక్ రూపంలో పిల్లలు ఎలా మానసికంగా శారీరకంగా అభివృద్ధి చెందుతారో చూపించారు.అనంతరం గ్రామంలోని ప్రధాన కూడలిలలో విద్యార్థుల చేత"మాదకద్రవ్యాల నిర్మూలనకై"భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది."మాదక ద్రవ్యాల నిర్మూలన" అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించగా ప్రథమ బహుమతి వైభవి(10వ తరగతి),ద్వితీయ బహుమతి అవంతిక(9వ తరగతి),తృతీయ బహుమతి సింధూర(8వ తరగతి) గెలుచుకున్నారు.గెలుపొందిన విద్యార్థులకు ప్యాడ్లు,పెన్నులు బహుమతిగా అందించడమే కాకుండా,పోటీలో పాల్గొన్న విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులుగా పెన్నులు ప్రధానము చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ప్రతినిధులు నిర్మల్ జిల్లా డైరెక్టర్ ఠాగూర్ దత్తు సింగ్,అతిథులు బిదిరెల్లి శంకర్, ప్రధానోపాధ్యాయులు జి.రాజశేఖర్,దృపతి రెడ్డి, రామచందర్, సుధాకర్, సంగీత, నీలా,శ్రీధర్, రవి, నవీన్, సృజన, గంగాధర్,గ్రామపెద్దలు కిష్టయ్య, శ్రీ సరస్వతీ శిశు మందిరం ప్రధానోపాధ్యాయులు దత్తు, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి క్రీడాకారుడికి సిఐ, ఎస్సై లు చేయూత

**మందమర్రి, నవంబర్ 28, సూర్య మేజర్ న్యూస్.**

జాతీయ స్థాయి ఫుట్ బాల్ పోటీలకు ఎంపికైన పేదింటి విద్యార్థికి బాసటగా నిలిచిన సర్కిల్ సీఐ శశిధర్ రెడ్డి, ఎస్సై శివనీతి రాజశేఖర్ లు ఆర్థిక సహాయం అందజేశారు. గురువారం పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జమ్ము కాశ్మీర్లో జరుగనున్న ఫుట్ బాల్ పోటీలకు ఎంపికైన జాతీయ స్థాయి క్రీడాకారుడిని అభినందించి క్రీడా సామాగ్రి కోసం ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆధునిక ప్రపంచంలో నిర్దేశించుకున్న లక్ష్యాలు చేరుకోవాలంటే చదువుతోపాటు విభిన్న రంగాల్లో రాణించాల్సిన అవసరం ఉందని, పాఠశాల స్థాయి నుంచే విద్యార్థుల ప్రతిభను గుర్తించి ఆ దిశగా ప్రోత్సాహం అందిస్తే వారికి మేలు జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివి జిల్లా జట్టు తరఫున ఆడి మంచి ప్రతిభ కనబరచి తెలంగాణ రాష్ట్రం తరఫునజాతీయస్థాయిపోటీలకు ఎంపిక కావడం అభినందనీయమని అన్నారు. పట్టణంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థి గాలిపెల్లి ఆశిష్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి ఫుట్ బాల్ క్రీడలో రాణించి సమజానికి, తల్లిదండ్రులకు, పట్టణానికి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని సీఐ, ఎస్సై లు ఆకాంక్షించారు.



## ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబాపూలే వర్ధంతి కార్యక్రమం

**భైంసా టౌన్,నవంబర్ 28,సూర్య మేజర్ న్యూస్**

బహుజన పితామహులు మహాత్మజ్యోతిబా పులే య్నొక్క 134వ వర్ధంతి సందర్భంగా భైంసా పట్టణంలో బీసీ-ఏ కులాల హక్కుల పరిరక్షణ సమితి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ సుంకెట పోశెట్టి ఆధ్వర్యం లో చిట్యాల ఐలమ్మ జెండ గద్దె వద్ద మహాత్మజ్యోతిబా పులే



చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాలులు ఆర్పించడం జరిగినది.ఈ సందర్భంగా బీసీ హక్కుల నేత సుంకెట పోశెట్టి మట్లాడుతూ మహాత్ముని జీవిత కాలంలో బడుగు,బలహీన వర్గాల ప్రజలకు కుల వివక్షత,అంటరానితనం,ప్రధానంగా బీసీలను మూడనమ్మకాలతో చదువుకు దూరంగా ఉంచేవారు. వీటన్నింటినీ గ్రహించిన మహాత్మజ్యోతిబా పులే 1873లో సత్యసోదక్ సమాజ్ ను స్థాపించి, ప్రజలను చైతన్యం చేయటం జరిగిందని తెలిపారు. అంతేకాకుండా జ్యోతిబాపూలే సతీమణి సావిత్రి బాయి పులేకు తానే స్వయంగా చదువు నేర్పి దేశంలోనే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా చేసిన ఘనత జ్యోతిబాపూలేకే దక్కిందని కొనియాడారు.ఈ కార్య క్రమంలో బి.ఎస్.ఐ. నాయకులు ఆమడే జనార్ధన్,ఏం.ఆర్.పి.ఎస్.నాయకులు గడ్డం తుకారాం, బాలేరావు,నందు,సాయి చంద్,సెల్కే ఆనంద్,బీసీ నాయకులు రాజేశ్వర్,తదితరులు పాల్గొన్నారు.

## అతిథి అధ్యాపక నియామక ఉత్తర్వుల్లో ఆలస్యం! -మార్గదర్శకాల ఉల్లంఘన -నష్టపోతున్న అభ్యర్థులు

**కుంటాల,నవంబర్ 28,సూర్య మేజర్ న్యూస్**



నిర్మల్ జిల్లా కుంటాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అతిథి అధ్యాపక నియామకం కొరకై ఐదు సబ్జెక్టులలో దరఖాస్తులు కోరుతూ 5-10-2024 రోజున పత్రిక ప్రకటన నిర్మల్ జిల్లా మాధ్యమిక విద్యాధికారి జాదవ్ పరశు రాం ద్వారా జారీ చేయబడింది.6 నుండి 9 వరకు సబ్జెక్టుల వారీగా ఆంగ్లం-18,తెలుగు-44,రసాయన శాస్త్రం-9, జంతుశాస్త్రం-21,అర్థశాస్త్రం-20 మొత్తం 112 దరఖాస్తులు జిల్లాకు సంబంధించిన నిరుద్యోగులు సమర్పించడం జరిగింది.2019 నుండి తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నియామకం జరుగుతున్నటువంటి మార్గదర్శకాల ప్రకారం సెలక్షన్ కమిటీ చైర్ పర్సన్ జిల్లా కలెక్టర్ గౌరవనీయులు అభిలాష అభినవ్,జాయింట్ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్,సెలక్షన్ కమిటీ మెంబర్ సంబంధిత కళాశాల ప్రిన్సిపాల్ తుకారాం 14 ,15 రోజులలో దరఖాస్తులను పరిశీలించి 16 రోజున మధ్యాహ్నం మెరిట్ అభ్యర్థుల జాబితాను డిఐఈఓ కార్యాలయం నిర్మల్ నందు నోటీస్ బోర్డ్ లో అతికించడం జరిగింది.మెరిట్ జాబితా ప్రకారం 1:3 నిష్పత్తిలో ఎంపిక అయిన అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేసి 17 రోజున సంబంధిత కళాశాలలో విధుల్లో హాజరు కావలసి ఉండగా ఈరోజు వరకు మెరిట్ అభ్యర్థులకు ఎలాంటి ఉత్తర్వులు అందలేదు.అభ్యర్థులు వెళ్లి సంబంధిత అధికారులను ప్రశ్నించగా ఎవరు సరిగ్గా స్పందించడం లేదు.సంబంధిత జూనియర్ కళాశాలలో స్వచ్ఛందంగా పనిచేస్తున్నటువంటి ఐదుగురు తాత్కాలిక స్వచ్ఛంద అధ్యాపకులు రాజకీయ నాయకుల ద్వారా అధికారులకు ఒత్తిళ్లు చేసి ఉద్యోగం పొందాలని ప్రయత్నం చేస్తున్నట్టు జిల్లా అంతట చర్చలు జరుగుతున్నాయి.కేవలం సంబంధిత సబ్జెక్టులో పీజీ మెరిట్ ఆధారంగా నియామకం చేయాల్సి ఉండగా మెరిట్ జాబితా విడుదల చేసి ఉత్తర్వులు ఇవ్వకుండా ఆలస్యం చేస్తున్నారని అభ్యర్థులు వాపోతున్నారు.జిల్లా అధికార యంత్రాంగం తక్షణమే స్పందించి మెరిట్ అభ్యర్థులకు ఆలస్యం చేయకుండా నియామక పత్రాలు అందజేయాలని జిల్లా ప్రజలు నిరుద్యోగులు దరఖాస్తుదారులు కోరుచున్నారు.

## భైంసాలో ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి కార్యక్రమం

**భైంసా టౌన్,నవంబర్ 28,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణంలోని గురుకృపా ఒకేషనల్ జూనియర్ కళాశాలలో మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో భాగంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం




కళాశాల డైరెక్టర్ డాక్టర్ మష్కం రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ జ్యోతి రావు పూలే మహిళా విద్యాభ్యాసం,అంటరానితనం,కుల నిర్మూలన కొరకు ఎంతో కృషి చేశారని అన్నారు.ఈ కార్యక్రమంలో ముధోల్ మండల ఆర్ఎంపి,పిఎంపి అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ చాతరాజు దుర్గప్రసాద్,కళాశాల ప్రిన్సిపాల్ సాయినాథ్, అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## జ్యోతిబా పూలేకు ఘన నివాళులు

**వాంకిడి ,నవంబర్ 28,సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రంలో మహాత్మ జ్యోతిబా పూలే 134వ వర్ధంతిని పురస్కరించుకుని వివిధ సంఘాల నాయకులు గురువారం ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అనగారిన వర్గాల అభ్యున్నతికి పూలే చేసిన కృషి ఎనలేనిదని, ప్రతీ ఒక్కరు ఆయన చూపిన మార్గంలో నడవాలని అన్నారు. సామాజిక సంఘ సంస్కర్తగా తన జీవితాన్ని సమాజానికి అంకితం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ప్రశాంత్, మాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గుర్నులె నారాయణ, మండల అధ్యక్షుడు వడై బాబురావు, బౌద్ధ సంఘం నాయకులు అశోక్ మహెూల్కర్, విలాస్ ఖోబ్రగడె, తదితరులు పాల్గొన్నారు.

**బెల్లంపల్లిలో**

మహాత్మా జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి బెల్లంపల్లి అంబేద్కర్ చౌరస్తా వద్ద గురువారం రోజున నిర్వహించడం జరిగింది. పూలే పెరియర్ అంబేద్కర్ ఆలోచన వేదిక అధ్యక్షులు గుడిసెల శ్రీహరి మాట్లాడుతూ ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ ప్రజలందరూ పోరాడాలని కోరారు. బడుగు బలహీన వర్గాల సమాజం కోసం నిరంతరం పోరాడి సావిత్రిబాయి పూలే కు విద్య నేర్పించి మహిళలకు పాఠశాలలు పెట్టించి మహిళకు విద్య నేర్పిన గొప్ప సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిబాపూలే అని అన్నారు. సనాతన ధర్మం గొప్పదని ఎంత ప్రచారం చేసిన శుద్ర అతిశూద్రులకు హక్కులు కల్పించలేదు వర్ణాశ్రమ ధర్మాన్ని పురాణాలను వేదాలను సవాల్ చేసినాడు. మహాత్మా పూలే ఆయన ఆశయాలను ముందుకు తీసుకు పోవాలంటే ముందుగా ప్రజలందరూ గులాంగిరి పుస్తకాన్ని చదివి అర్థం చేసుకోవాలని, కొందరు స్వార్థపరులు సృష్టించిన కుల వ్యవస్థను నిర్మూలించి మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాలని, మేమెంతో మాకంత రిజర్వేషన్లు కావాలని మన హక్కుల కోసం పోరాడాలని సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం దక్కడానికి పూలే దంపతులు నిరంతర పోరాడడం జరిగిందని గుర్తు చేశారు. ఇదే స్ఫూర్తితో అందరూ కలిసికట్టుగా సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.తెలంగాణ దళిత సంఘాల ఐక్యవేదిక బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు కుంభాల రాజేశ్, బెల్లంపల్లి పట్టణ ప్రధాన కార్యదర్శి రత్నం ఐలయ్య, గౌరవ సలహాదారులు రాము నాయక్, రంగ ప్రశాంత్ - ప్రధాన కార్యదర్శి పూలె పెరియార్ అంబేద్కర్ ఆలోచన వేదిక, పట్టణ ఉపాధ్యక్షులు గొడిసెల చంద్ర మొగిలి తదితరులు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోండి- అదనపు కలెక్టర్ మోతీలాల్

**మందమర్రి, నవంబర్ 28, సూర్య మేజర్ న్యూస్.**

మండలంలోని రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ మోతీలాల్ కోరారు. గురువారం మందమర్రి మండలంలోని సారంగపల్లి, పొన్నారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ



చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల కోసం గిట్టుబాటు ధరతో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతుల నుంచి ప్రభుత్వం ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందని తెలిపారు. మండలంలోని రైతులు తన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలో అమ్మి ప్రభుత్వ మద్దతు ధరతో పాటు బోనస్ పొందాలని సూచించారు. సన్న వడ్లకు బోనస్‌తో సహా 2820 రూపాయలు ప్రభుత్వం చెల్లిస్తుందని తెలిపారు.రైతులకు ఇబ్బంది లేకుండా దాన్యం కొనుగోలు చేయాలని అధికారులకు, సిబ్బందికి సూచించారు. రైతులు, నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలను పాటించాలని, ఎటువంటి తప్పిదాలు లేకుండా అధికారులు పర్యవేక్షించాలన్నారు. ఈ తనిఖీలో చెన్నూర్ వ్యవసాయ సంచాలకులు బానోత్ ప్రసాద్, మండల వ్యవసాయ అధికారి కిరణ్మయి, విస్తరణ అధికారులు ముత్యం తిరుపతి, కనకరాజు పిఎసిఎస్ సీఈవో నరేష్ కొనుగోలు కేంద్రం ఇంచార్జ్ మాసు సంతోష్ కుమార్, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అపరిష్కృత కార్మికుల సమస్యలను పరిష్కరించాలి - సిఐటియు నాయకులు

**మందమర్రి, నవంబర్ 28, సూర్య మేజర్ న్యూస్.**

మందమర్రి ఏరియాలో నెలకొన్న సింగరేణి కార్మికుల అపరిష్కృత సమస్యలను వెంటనే పరిష్కరించాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) బ్రాంచ్ అధ్యక్ష కార్యదర్శులు సాంబారు వెంకటస్వామి,అల్లి రాజేందర్‌లు డిమాండ్ చేశారు. గురువారం వారు విలేకరులతో మాట్లాడుతూ ఓడిన సంఘాలు ఇచ్చినట్లు వినతి పత్రాలు ఇచ్చి చేతులు దులుపు కోకుండా స్ట్రక్చర్ సమావేశంలో యాజమాన్యంతో ఒప్పించి కార్మికుల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని గుర్తింపు సంఘంకు సూచించారు. కేకే ఓసిపి లో విధులు నిర్వహిస్తు గత కొన్ని సంవత్సరాలుగా క్వార్టర్ లేని కార్మికులకు మునిసిపాలిటీ ప్రకారం ఇంటి కిరాయి చెల్లించడం లేదని యాజమాన్య తీరుపై మండిపడ్డారు. కాసిపేట 1,2 గనులకు వెళ్లే రహదారి వెంట స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయాలని, చలికాలంలో ఇవ్వాల్సిన గరం కోట్లను సివిల్ కార్మికులతో పాటు సర్ఫేస్‌లు పనిచేస్తున్న కార్మికులందరికీ వెంటనే అందచేయాలని నాణ్యమైన స్పేర్ పార్ట్స్ ఇవ్వాలని, కార్మికులకు బూట్లు,హెల్మెట్, పర్సు వంటి వస్తువులు భద్రపరుచుకునేందుకు రక్షణ లాకర్లను గనులపై ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఏరియాలోని క్లరికల్ సిబ్బందికి కొత్త ఫర్నిచర్ ఏర్పాటు చేయాలని,ముఖ్యంగా రామకృష్ణాపూర్ ఏరియా ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీల కొరకు స్కానింగ్ సౌకర్యం ఏర్పాటుతో పాటు కేకే-1డిస్పెన్సరీలో వైద్య సేవలు మెరుగుపరిచేలా డాక్టర్ల సంఖ్యను పెంచాలని కోరారు. రక్తపరీక్షలు ఫిజియోథెరపీ వంటి సేవలను ఏర్పాటు చేయాలన్నారు. క్వార్టర్ కౌన్సిలింగ్‌ను ప్రతి నెల ఒక నిర్దిష్టమైన తేదీకి ఏర్పాటు చేయాలని, కాసిపేట-1ఎ గనిపై బైక్ షెడ్, రెస్ట్ హాల్ ఏర్పాటు చేయాలని, ఏరియాలో ఫస్ట్ ఎయిడ్ ట్రైనింగ్‌సెంటర్‌నుఏర్పాటుచేసి,స్క్రాప్‌దొంగతనాలుజరుగుతున్నందు న సెక్యూరిటీ సిబ్బందిని పెంచాలని,గత 2,3సంవత్సరాలుగా నింపని సీఎస్ఎల్ పోస్టులను భర్తీ చేయాలని, మహిళా కార్మికులకు గనులపై రెస్ట్ హాలు, వాష్ రూమ్ ల సౌకర్యం కల్పించాలని కాంట్రాక్టు కార్మికులకు ప్రతినెల వేతనాలు 7వ తారీఖులోపు చెల్లించి రక్షణ పరికరాలు ఇప్పించాలన్నారు. కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించేందుకు యాజమాన్యంపై ఒత్తిడి తీసుకువచ్చి పరిష్కరించాలని వారు కోరారు.





## అత్యవసర సమయంలో రక్తదానం చేసిన కానిస్టేబుల్ దిలీప్




**నిర్మల్,నవంబర్ 28,సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఏరియా హాస్పిటల్ లో అనిత బాయి అనే పేషెంట్‌కు ఆపరేషను కోరకు అత్యవసరంగా రక్తం అవసరమైంది. ఈ విషయాన్ని తెలుసుకున్న తర్వాత విధినిర్వహణలో ఉన్న కానిస్టేబుల్ దిలీప్ నిర్మల్ రక్తనిధి కేంద్రానికి వచ్చి బి పాజిటివ్ రక్తము ఇవ్వడం జరిగింది. ఇప్పటివరకు కానిస్టేబుల్ రాజు 16 సార్లు రక్తదానం చేసి అందరికీ ఆదర్శంగా నిలిచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రక్తదానం చేస్తూ అత్యవసర పరిస్థితుల్లో ఉన్న రోగులకు సహాయపడాలని సూచించారు. రక్తదానం చేసిన దిలీప్ ను ఆసుపత్రి సిబ్బంది,రోగి బంధువులు,రక్తనిది సిబ్బంది అభినందించారు.

## ఒకరు మృతి ముగ్గురికి తీవ్రగాయాలు

**జైనూర్ నవంబర్ 28 సూర్య మేజర్ న్యూస్**

కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (యు) మండలంలోని మహాగం సమీపంలో గురువారం ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొనడంతో ఒకరు అక్కడికక్కడే మృతి చెందారు. మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం%ô% అతివేగంగా రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొనడంతో లింగాపూర్ మండలం పిట్టగూడ గ్రామానికి చెందిన మరప లింగు (35) అక్కడికక్కడే మృతి చెందారు. మరో ముగ్గురికి తీవ్రగాయాలు కావడంతో వారికి చికిత్స నిమిత్తం 108 ద్వారా ఆదిలాబాద్ రిమ్స్ ఆస్పత్రికి తరలించారు. విషయం తెలియగానే అసిఫాబాద్ డీఎస్పీ కరుణాకర్, జైనూర్ సిఐ రమేష్, సిర్పూర్ (యు)ఎస్సై రామకృష్ణ సంఘటన స్థలానికి చేరుకొని పూర్తి వివరాలు తెలుసుకున్నారు. సంఘటన స్థలానికి జైనూర్ నూతన మార్కెట్ కమిటీ చైర్మన్ కుడిమెత విశ్వనాథ్ రావు, మాజీ ఎంపీపీ కొడప విమల ప్రకాష్ సందర్శించి, గాయాల పాలైన వారిని వాహనంలో ఎక్కించి చికిత్స నిమిత్తం ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రికి తరలించారు.

## జాతీయ సాధన సర్వే పరీక్షలో ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్ల పాత్ర చాలా కీలకం- జిల్లా విద్యాశాఖ అధికారి యాదయ్య

**ఆసిఫాబాద్, 28 నవంబర్ సూర్య మేజర్ న్యూస్**

జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో రాజేంద్రప్రసాద్ బి.ఎడ్ కాలేజ్ ముదిగుంట సూర్యమ్మ బి.ఎడ్ కాలేజ్ చెందిన చాత్రో ఉపాధ్యాయులకు జాతీయ సాధన సర్వే 2024 కు సంబంధించి ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్ల శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది... ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా విద్యాశాఖ అధికారి యాదయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్క ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్ డిసెంబర్ 4న నిర్వహించే జాతీయ సాధన సర్వేకు ఖచ్చితంగా హాజరుకావాలని, ప్రతి పాఠశాలకు సంబంధించిన పాఠశాల ప్రశ్నావళి, ఉపాధ్యాయుల ప్రశ్నావళి, ముఖ్యంగా విద్యార్థుల అచీవ్మెంట్ పరీక్షకు సంబంధించిన ఓఎంఆర్లు ఎలాంటి తప్పిదాలు లేకుండా విద్యార్థులు నింపేల చూడాలని సూచించడం జరిగింది.. అదేవిధంగా జాతీయ సాధన పరీక్ష రోజు ఉదయం 8 గంటలకే పాఠశాలకు చేరుకోవాలని, ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యార్థులకు జాతీయ సాధన సర్వే పరీక్ష నిర్వహించాలని సూచించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో జిల్లా క్వాలిటీ కోఆర్డినేటర్ శ్రీనివాస్, ఉమ్మడి పరీక్షల విభాగం కార్యదర్శి వెంకటేశ్వర స్వామి, రిసోర్స్ పర్సన్లు శాంతి కుమార్ ,భరత్ రావు సంబంధిత కళాశాలల ప్రిన్సిపాల్స్ తదితరులు పాల్గొనడం జరిగింది.



## బెల్లంపల్లిలో మాజీ హెూంగార్డు శాంతి దీక్ష

**బెల్లంపల్లి, నవంబర్ 28, సూర్య మేజర్ న్యూస్:**



బెల్లంపల్లి పట్టణం మున్సిపల్ కార్యాలయ సమీపంలోని రడగంబాల బస్తీలో తన నివాసంలో ఓ మాజీ హెూంగార్డు సకినాల నారాయణ తిరిగి తనకు ఉద్యోగం ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విగ్రహం ఏర్పాటు చేసుకొని శాంతి దీక్ష చేపట్టారు. హెూంగార్డు సమస్యలతో పాటు తనకు తిరిగి ఉద్యోగం ఇవ్వాలని మాట్లాడారు. హెూంగార్డు వ్యవస్థను పర్మనెంట్ చేయాలని, చనిపోయిన వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, అన్యాయంగా రిమూవల్ అయిన కోర్టు ద్వారా వచ్చిన వారిని విధుల్లోకి తీసుకోవాలని, రిటైర్మెంట్ అయిన వారికి గుడ్ సర్వీస్ కింద రూ. 10 లక్షలు, 60 సంవత్సరాల వయ పరిమితిని 65 సంవత్సరాలకు పెంచాలని, ప్రభుత్వ స్కీమును ఇవ్వాలని డిమాండ్ చేశారు. హెూంగార్డు సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు శాంతి దీక్ష కొనసాగుతుందని ఆయన మాట్లాడారు.

## హెూమ్ గార్డుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్

### - ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విగ్రహం తన ఇంట్లో ఏర్పాటు - విగ్రహానికి పూజలు చేసి తొమ్మిది రోజుల శాంతి దీక్ష చేపట్టిన రిమోవల్ హెూమ్ గార్డ్, మాజీ రాష్ట్ర హెూమ్ గార్డ్స్ జేఏసి చైర్మన్ సకినాల నారాయణ

**బెల్లంపల్లి, నవంబర్ 28, సూర్య మేజర్ న్యూస్:**

రాష్ట్రంలో పోలీస్ శాఖలో పనిచేస్తున్న హెూంగార్డులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రిమోవల్ హెూమ్ గార్డ్, మాజీ రాష్ట్ర హెూంగార్డ్స్ జేఏసీ చైర్మన్ సకినాల నారాయణ మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని రడగంబాల బస్తిలో తన నివాసంలో గురువారం శాంతి దీక్ష చేపట్టారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విగ్రహాన్ని ఏర్పాటు చేసి విగ్రహానికి పూల మాల వేసి పూజలు చేసిన అనంతరం వినూత్న రీతిలో శాంతి దీక్ష చేపట్టారు. ఈసందర్భంగా నారాయణ మాట్లాతూ డిసెంబర్ 6 వ తేదీన హెూమ్ గార్డ్స్ 62వ వ్యవస్థాపక దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. రీమో చేసిన హెూమ్ గార్డు లు అందరిని తిరిగి డ్యూటీ లోకి తీసుకోవాలని ఆయన ముఖ్యమంత్రిని కోరారు. చనిపోయిన హెూంగార్డుల కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని ,ఉద్యోగ విరమణ పొందిన వారికి గుడ్ సర్వీస్ కింద రూ10 లక్షల రూపాయలు ఇవ్వాలని, వారికి ప్రభుత్వ పథకాలు వర్తింప జేయాలని నారాయణ ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యోగాల నుంచి అన్యాయంగా రిమో కాబడి కోర్టు ద్వారా వచ్చిన హెూమ్ గార్డ్ లను ఉద్యోగంలోకి తీసుకోవాలని ఆయన ముఖ్యమంత్రిని కోరారు. హెూమ్ గార్డు ల సర్వీస్ కాలపరిమితిని 60 సంవత్సరాల నుంచి 65 కు పెంచాలని ఆయన కోరారు. ముఖ్య మంత్రి దయా హృదయుడని ఆయన హెూంగార్డుల సమస్యలు పరిష్కరిస్థారనే నమ్మకంతో తొమ్మిది రోజుల పాటు సీ ఏం విగ్రహానికి పూజలు చేస్తూ శాంతి దీక్షను చేపట్టినట్లు నారాయణ స్పష్టం చేశారు. విషయం తెలుసుకుని బెల్లంపల్లి టూటౌన్ ఎస్సై మహేందర్ అక్కడికి వచ్చి విషయం తెలుసు కొని వెళ్ళారు.

